పాటల పందిరి పుస్తక రచయిత, ప్రజాగాయకుడు పందిరి రాము మృతి

విశాలాంధ్ర-పొందూరు: ప్రజా కళాకారుడు, కళామతల్లి ముద్దుబిడ్డ, ప్రజా గాయకుడు పందిరి రాము మృతిచెందారు. గళమెత్తే జానపద గీతాలు మూగ బోయాయి. ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యలపై గలమెత్తి గర్జించిన జానపద గీతానికి తీవ్రలోటే ఏర్పడిందని సర్పంచి తమ్మినైన మణెమ్మ,రిటైర్డ్ మండల విద్యా శాఖాధికారి మెట్ట అన్నాజీభట్లు, జానపద కళాకారులు చింతాడ రామచంద్రరావు, రిటైర్డ్ ఆర్ఐఓ ఎమ్. ఎ.ఎన్ భట్లు తదితరులు ఒక ప్రకటనలో తెలిపారు. పందిరి రాము పెద్దగా చదువుకోలేప్పటికీ వందలాది పాటలను ప్రజావేదికలపై అలవోకగా పాడి వినిపించేవారని వారన్నారు. గతంలో తాడివలస గ్రామంలో ఈయన చేసిన సేవలను కొనియాడుతూ సర్పంచి తమ్మినైన మణెమ్మతో పాటు పలువురు గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నను సన్మానించిన వంశధార ఉద్యోగులు

విశాలాంధ్ర- సంతబొమ్మాళి: గత వైకాపా ప్రభుత్వంలో నీరు చెట్టు పనుల్లో అవకతవకలు జరిగాయని కక్షతో నీటిపారుదల శాఖలో వివిధ స్థాయిల ఉద్యోగులపై గత ప్రభుత్వం విజిలెన్స్ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని, నీరు చెట్టు పనులు తెదేపా నాయకులు చేపట్టి నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపనలతో తమపై కేసులు పెట్టారని, ఐదేళ్లుగా ఇబ్బందులు పడ్డామని, తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమపై పెట్టిన కేసులన్నీ ఎత్తివేడం ఉద్యోగులంగా ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర మంత్రి వర్గసమావేశంలో ప్రవేశపెట్టి కేసులు ఎత్తివేసే విధంగా మంత్రి వర్యులు కృషిచేశారని వివరించారు. ఈ మేరకు కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్లో నీటిపారుదల శాఖలో విధులు నిర్వహిస్తున్న వివిధ స్థాయి ఉద్యోగులంతా మంత్రివర్యులను కలిసి మంత్రి కృషి కారణంగా కేసులన్నీ ఎత్తివేసారని ఈ సందర్భంగా వారంతా మంత్రికి అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. నీటిపారుదల శాఖ ఉద్యోగులు లోకేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

19న మార్కెట్ ఆశీల వేలం పాట

విశాలాంధ్ర-హిరమండలం: 2025-26 ఆర్థిక సంత్సరం నకు గాను హిర మండలం మేజర్ పంచాయతీ కార్యాలయం లో పంచాయతీ మార్కెట్ ఆశీల వేలం పాట ఈనెల 19 వ తేది బుధవారం ఉదయం 11 గంటల నుంచి 1 గంట వరకు నిర్వహించబడునని ఈఓ తంప హరికృష్ణ విలేకరుల కు శుక్రవారం తెలిపారు, ఆసక్తి గల వారు ఈ ఆశీల వేలం పాటలో పాల్గొనాలని కోరారురూ 1,30 లక్షలు రూపాయలు గానీ 1లక్షరూపాయలు కు సాల్విన్ సర్ట్ ఫికేట్ ఈఓ పి ఆర్డీ ద్వారా పొంది 30 వేలు రూపాయలు దరా వత్తు చెల్లించి కూడా ఆశీల వేలం పాటలో పాల్గొన వచ్చునని తెలిపారు , 2025 ఏప్రిల్ నెల1 నుంచి 2026 మార్చి నెల 30 వరకు ఆశీల వసూలు చేసుకొనే కాలపరిమితి అనిఈఓ హరికృష్ణ వెల్లడించారు.

విధులు సక్రమంగా నిర్వహించాలి

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర- సంతబొమ్మాళి : విధి నిర్వహణలో నిబద్ధతగా పనిచేసి ప్రభుత్వానికి మంచి గుర్తింపు తీసుకురావాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం టెక్కలి నియోజకవర్గం, కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్ లో కోటబొమ్మాళి మండలంకు చెందిన 10 పంచాయతీలకు నూతనంగా క్షేత్ర సహాయకులు నియామకపత్రాలు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేతులమీదుగా నియామక పత్రాలు అందజేశారు.

నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర -పోలాకి : నిర్మాణంలో ఉన్న వనిత మండలం బ్రిడ్జ్ పనులు నాణ్యత ప్రమాణాలపై ప్రత్యేక దృష్టితో ప్రాధాన్యతనిస్తూ పనులు మరింత వేగవంతంగా జరగాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. శుక్రవారం ఈ మేరకు రోడ్లు భవనాల శాఖ రాష్ట్ర ఇంజనీర్ ఇన్-ఛీఫ్ నయూముల్లా జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్లతో కలిసి పర్యటించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ పనులలో నిర్దేశిత సమయంలో పూర్తిచేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని నాణ్యత ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

శ్రీముఖలింగంలో డోల ఉత్సవం

విశాలాంధ్ర -జలుమూరు: శ్రీకూర్మంలో జరిగే డోలో ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జలుమూరు మండలం శ్రీముఖలింగంలో డోలోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో ఉన్న స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగింపుతో వెళుతూ వంశధారనదిలో స్వామివారి స్నానాలు చేపట్టారు. శ్రీకూర్మం లో జరిగే సమయానికి వంశధార నదిలో ఆలయ అర్చకులు సమక్షంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మళ్లీ పల్లకిలో ఊరేగింపుగా వెళ్లి గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

విశాలాంధ్ర -కవిటి : మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ చక్ర పెరుమాళ్ళస్వామి వారి డోలోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా 13వ రోజు కార్యక్రమంలో భాగంగా కవిటి నాయుడు గారి వీధి వారి ఆర్థిక సహాయం తో వేకువజాము నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకిలో గ్రామంలో ఊరేగించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కవిటి నాయుడు గారి వీధి భక్త బృందం ఆర్థిక సహాయంతో మడమల రాంబాబు భాగవతార్ చే హరికథా గానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇచ్చాపురం శ్రీ వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ వారిచే నాట్యగురువు శృతి పట్నాయక్, చిన్నా గురుస్వామి ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాట్య గురువులు దట్టి కావ్య, నీలాపు శైలు, సిల్లా పూజ శ్రీ ,చాట్ల జయలక్ష్మి, ఆసీపు శ్వేతా రాణి శిక్షణలో నీలాపు ప్రీతి, నిఖిత, దీపిక, జైత్రి, ప్రణవి, శ్రీ దీక్షిత, సంజన, ప్రవంతి, నిహారిక, సోనియా, సాయి అక్షిత, చంద్రకళ, ధరణి వర్మ, మధు శ్రీ చే ప్రదర్శించిన కూచిపూడి, భరతనాట్యం, రేలారే, ఒరియా సంబల్ పురి, తదితర నృత్య ప్రదర్శన చేశారు. అనంతరం చిన్న గురుస్వామి కి ఆలయ ధర్మకర్త పి కృష్ణారావు, యజ్ఞానంద్ తో పాటు గ్రామస్తులు పి జానకి రామయ్య, మాదిన రవి, లక్ష్మీనారాయణ, తోపాటు గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.

ప్రజా దర్బార్ కు వినతుల వెల్లువ

- తరలివచ్చిన ప్రజలు
- భారీ సంఖ్యలో హాజరై వినతులు అందించిన ప్రజలు
- ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనకు తొలిప్రాధాన్యత
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-టెక్కలి/కోటబొమ్మాళి: ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బర్ కు ప్రజల నుంచి అధిక సంఖ్యలో వినతులు వచ్చాయి. ప్రజల నుంచి వచ్చిన వినతులు పరిశీలించి సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరిగతిన ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, మెరుగుదలే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన రీతిలో మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉన్నామని అన్నారు. సాగు,తాగు నీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు వివరించారు. ప్రధానంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతులు వచ్చాయి. నూతన ఫించన్లు మంజూరు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు అందాయి. ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అర్హత ఉన్న వారికి నూతన ఫించన్ మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. - విధులు సక్రమంగా నిర్వహించాలని... విధి నిర్వహణలో నిబద్ధతగా పనిచేసి ప్రభుత్వానికి మంచి గుర్తింపు తీసుకురావాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళి మండలంకు చెందిన 10 పంచాయతీలకు నూతనంగా క్షేత్ర సహాయకులు నియామక పత్రాలు రాష్ట్రమంత్రి చేతులు మీదగా నియామకాపత్రాలు అందజేశారు. మాజీ శాసనసభ్యులు, కలమట వెంకటరమణ, మాజీ పిఎసిఎస్, కింజరాపు హరివర ప్రసాద్, బగాది శేషు, నీటిపారుదల, రహదారులు, రెవెన్యూ శాఖ అధికారులు,నాలుగు మండలలా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

19 న చలో విజయవాడ జయప్రదం చేయండి

- కార్మికుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చొరవ చూపాలి
- మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రవంతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: మధ్యాహ్న భోజన పథకం కార్మికులు చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్నారన వారికి ఇస్తున్న వేతనాన్ని పెంచాలని, కార్మికుల ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ మార్చి 19 న నిర్వహిస్తున్న చలో విజయవాడ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం (ఏ ఐ టి యూ సి అనుబంధ) రాష్ట్ర అధ్యక్షులు కె. ప్రవంతి కోరారు. స్థానిక ఎన్ ఆర్ దాసరి క్రాంతి భవన్ లో శుక్రవారం చలో విజయవాడ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులకు తక్షణమే రూ. 10వేల వేతనం చెల్లించాలని, కారణాలు లేకుండా అర్ధాంతరంగ తొలగించి న వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. రాజకీయ వేధింపులు ఆపాలని, ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పెరిగిన నిత్యావసరాల ధరల కు అనుగుణంగా ప్రతి విద్యార్థికి 30రూపాయలు మెస్ చార్జీలు పెంచి ఇవ్వాలని కోరారు. కార్మికులకు హెల్త్ కార్డులు, ప్రమాద భీమా తో పాటూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పి. ఎఫ్, ఈ.ఎస్.ఐ, పెన్షన్ లతో పాటు గ్రాట్యూటీ చేల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం లో ఉన్న కూటమి ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ప్రభుత్వం పటించుకోకుంటే పోరాటాలు ఉదృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు టి. తిరుపతి రావు, నాయకులు కె. రాజి,ఆర్ సత్యన్నారాయణ, జ్యోతి, రవణమ్మ, మహాలక్ష్మి, రాజులమ్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హాల్ టికెట్ల పేరుతో విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్న పాఠశాల యాజమాన్యాలు...

విశాలాంధ్ర-టెక్కలి: ఈనెల 17వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న 10వ తరగతి పరీక్షలుకు సంబంధించి హాల్ టికెట్లను శ్రీకాకుళం జిల్లాలో పలు ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజులు పెండింగ్ లో ఉన్నాయని విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిగిలిపల్లి మదన్ కుమార్ మండిపడ్డారు. హాల్ టికెట్ లో సంతకాలు మరియు స్టాంపులు ఉండాలని అని నిబంధనలు పెట్టి విద్యార్థులకు మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమయంలో ఫీజులు కోసం విద్యార్థులకు ఒత్తిడి పెంచడం సమన్యాసం కాదని,రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే పలు సూచనలు చేసిందని గుర్తు చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్ లో హాల్ టికెట్లు జారీ ప్రక్రియ మొదలుపెట్టిందని అన్నారు. ఇంకా ఎవరైనా విద్యార్థులకు హాల్ టికెట్ల కోసం ఇబ్బంది పెడితే వారిని విడిచి పెట్టమని హెచ్చరించారు.

వసపలో ఏనుగులు హల్చల్...

విశాలాంధ్ర-కొత్తూరు: మండలం వసప గ్రామ సమీపంలో ఐదు ఏనుగుల గుంపు హల్చల్ చేసింది. జీడి, అరటితోటలో ఐదు ఏనుగుల గుంపు తిరుగుతూ పంటలను నాశనం చేస్తున్నాయని సదరు రైతులు వాపోతున్నారు. గతకొంతకాలంగా కొత్తూరు భామిని ప్రాంతంలోని ఈ ఏనుగుల గుంపు వల్ల రైతులు బాగా నష్టపోతున్నారని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనే 'కూటమి' ధ్యేయం

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే, రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట: విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించటమే కూటమి ప్రభుత్వం ధ్యేయమన్నారు. శుక్రవారం పట్టణంలో దేశవానిపేట వద్ద ఉన్న శివనగర్ కాలనీలో వెనుకబడిన తరగతులకు చెందిన వసతి గృహం అభివృద్ధికి మంజూరైన రూ.9లక్షలుతో పలు నిర్మాణాలకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంలో సాధ్యమన్నారు. ముఖ్యంగా విద్యార్థినులు చదువుపై దృష్టి సారించాలంటే వారికి మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. అందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వసతి గృహంలో విద్యార్థినులకు మరుగుదొడ్లు, స్నానపు గదులు లేకపోవటంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి రావటంతో రూ.9లక్షలు మంజూరు చేయించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా మేజర్ పంచాయితీ వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, 20వ వార్డ్ మెంబర్, బతకల సంతోషి, టిడిపి నాయకులు, రోణంకి కృష్ణంనాయుడు, ఖైరి భాస్కరరావు, కింజరాపు రామారావు, సరిపల్లి మధు, జామి వెంకటరావు, పూణ్ణి వేంకటేశ్వరరావు, తాళాభక్తుల గోవిందరావు, బలగ ప్రహర్షకుమార్, పుచ్చల కల్పన, బోయిన సతీష్, గొలివి రామారావు, గుడ్ల వెంకటరమణ పాల్గొన్నారు.

ఇన్విజిలేటర్ల నియమాకంలో అక్రమాలు..

విద్యాశాఖ తప్పిదాలు!

విశాలాంధ్ర-పలాస: జిల్లా విద్యాశాఖ తప్పిదాలు, లోపాయి కారి ఒప్పందాలు, అత్యుత్సాహం వల్ల పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాల్లో మాస్ కాపీయింగ్ చేసుకోవాలని మందస మండలంలో ప్రోత్సహిస్తున్నట్లు పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్ల నియామకం వ్యవహారంలో తేటతెల్లమవుతుంది. ఈనెల 17 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా పబ్లిక్ పరీక్షలు ప్రారంభంకాలు ఉన్నాయి. దీనికి సంబంధించిన వివరాలివి. మందస మండలంలో మందసలో రెండు హరిపురంలో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. బుడంబో, వీజీపురం, అంబుగాం, రాధాకృష్ణ పురం గ్రామాల్లోని కేంద్రాల్లో ఒక్కొక్క పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే మందస మండలంలోని పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పరీక్ష కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్ ల నియామకాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. హరిపురం గ్రామంలో ఉన్న పరీక్ష కేంద్రాల్లో అక్కడ స్థానికంగా ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులనే ఇన్విజిలేటర్లుగా నియమించారన్న ప్రచారం జరుగుతోంది. ఇదేవిధంగా మిగతా పరీక్ష కేంద్రాల్లో కూడా స్థానిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఇవే కేంద్రాల్లో స్థానికంగా నివాసం ఉంటున్న ఉపాధ్యాయులను ఇన్సులేటర్లుగా నియమించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని పరీక్షా కేంద్రాలకు అనుకూలంగా కాపీయింగ్కు సహకరించే ఉపాధ్యాయులను నియమించుకున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. పరీక్షా కేంద్రాలకు సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్ గా నియమించాలి. కానీ ఇటువంటి నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా మాస్ కాపీయింగ్కు ప్రోత్సహించే విధంగా ఇన్విజి లేటర్లను పరీక్ష కేంద్రానికి అర కిలోమీటర్ తో పాటు 500 అడుగుల దూరంలో నివసిస్తున్న ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్ గా నియమించడం వల్ల పలు అనుమానాలకు తావిస్తోంది. ఇటువంటి తప్పిదాలు ఎక్కడ జరిగాయోగాని వ్యూహాత్మకంగా తెలివైన విద్యార్థుల విద్యా ప్రగతిని దెబ్బతీసే విధంగా ఇన్విజిలేటర్ల నియామకం చేపట్టినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాలల్లో పనిచేస్తున్న అనేకమంది ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువులు సక్రమంగా బోధించకుండా పాఠశాల విధులకు దుమ్మా కొడుతూ విద్యాశాఖ నే పక్కదారి పట్టించే విధంగా ఇన్విజిలేటర్లను పరీక్షా కేంద్రాలకు నియమించుకునే విధంగా కుట్ర పన్నారని పలువురు పేర్కొంటున్నారు.

సీఎం చంద్రబాబు పేదల పక్షపాతి

ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అని, కష్టాలలో వున్న ప్రజలను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పలాస ఎమ్మెల్యే గౌత శిరీష అన్నారు. శుక్రవారం పలాస ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 5 మందికి 9 లక్షల 72 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ మెరుగైన వైద్య అవసరాలకు పేదరికం అడ్డు కాకూడదన్న ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎంఆర్ఎఫ్ నిధులద్వారా వేలాది కుటుంబాలను ఆదుకుంటున్నా రన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అన్నారు. అనారోగ్య బారిన పడి ఆర్థికంగా చితికి పోయి కష్టాలలో వున్న కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ సహాయం కొండంత అండ నిలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చినప్పటినుంచి పలాస నియోజకవర్గంలో ఇప్పటి వరకు మొత్తం 8 మందికి గాను 15లక్షల 59వేలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు యిచ్చి ఆదుకున్నారన్నారు. కార్యక్రమంలో మండల మరియు మున్సిపాలిటీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేయడమే సర్కారు లక్ష్యం

పియూసీ చైర్మన్ కూన రవికుమార్

ఎంబ్రాయిడరీ యూనిట్లను ప్రారంభిస్తున్న రవికుమార్

విశాలాంధ్ర -పొందూరు: రాష్ట్రంలో మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పియూసీ చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మండల కింతలి గ్రామంలో పీఎంఈజీపీ (ప్రదానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ పథకం) లో భాగంగా రూ 8 లక్షలతో ఏర్పాటు చేసిన మూడు ఎంబ్రాయిడరీ, మగ్గంయూనిట్లను శుక్రవారం ప్రారంభించారు. పీఎం ఈజీపీ పథకంలో 35 శాతం సబ్సిడీ తో రుణాలు పొందవచ్చన్నారు. మహిళలు ఇంటికే పరిమితము కాకుండా ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వాలు పెడుతున్న పథకాలు, అందిస్తున్న ప్రోత్సాహకాలు అందిపుచ్చుకోవాలన్నారు. పారిశ్రామిక ముగా ఎదగడమే కాకుండా మరో10మందికి ఉపాధి చూపిం చాలని మహిళలు ను కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ పిడి కిరణ్కుమార్, ఎంపిడిఓ మన్మథరావు ఎంఎంఎస్ అధ్యక్షురాలు అరుణ, కింతలి సర్పంచ్ పైడి ప్రసాద్, ఎంపిటిసి హనుమంత రావు, మండల టీడీపీ అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మో హన్, మండల పార్టీ ఉపాధ్యక్షులు బాడాము శేషగిరి నాయుడు, టీడీపీ ముఖ్యనేతలు అనెపు రాము, బి. శంకర భాస్కర్ వెలుగు అధికారులు నాయకులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

చెన్నై సముద్రపు వేటలో ఇసకలపాలెం వ్యక్తి మృతి

విశాలాంధ్ర-సోంపేట: ఈ మండలం ఇసకలపాలెం గ్రామానికి చెందిన సూరపు శ్యామసుందరరావు(38) చెన్నై సమీపంలో సముద్రంలో చేపల వేట సాగిస్తూ శుక్రవారం మృతి చెందాడు. ఈ మేరకు గ్రామానికి సమాచారం అందడంతో కుటుంబీకులు తీవ్రంగా రోధిస్తున్నారు. గత సంక్రాంతికి ఇంటికి వచ్చి నెల రోజుల క్రితం వేటకు వెళ్లాడు. అతనిపై ఆధారపడి కుటుంబం జీవిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రధాన జీవనాధారాన్ని కోల్పోవడంతో ఆ కుటుంబం పడుతున్న వేదన అంతా ఇంతా కాదు. మృతుడుకి భార్య భానుమతి, కుమారుడు కుమారస్వామి ఉన్నారు.

ఏప్రిల్ 25 నుంచి మే 25 వరకు ఆమదాలవలస లో అంతర్రాష్ట్ర క్రికెట్ బాల్ టోర్నీ

విశాలాంధ్ర -ఆమదాలవలస: ఆమదాలవలసలో అంతర్రాష్ట్ర క్రికెట్ బాల్ టోర్న మెంట్ ఏప్రిల్ నెల నుంచి నిర్వహించనున్నట్లు నిర్వాహకుల తెలిపారు. సిఎంసిసి అధ్యక్షులు తమ్మినేని విద్యాసాగర్ (తంబి) ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సభ్యులు కే సుదర్శన్, కిరణ్ లు శుక్రవారం సాయంత్రం గ్రౌండ్ను పరిశీలించారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహ నకు సంబంధించి పిచ్ ఏర్పాట్లు తదితర అంశాలను వారు పరిశీలించారు. అలాగే ఏప్రిల్ 25 నుంచి మే 25 వరకు అంతర్రాష్ట్ర క్రికెట్ బాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే ఆటగాళ్లకు అనువైన ఏర్పాట్ల పైన పరిశీలన చేశారు. ఇందుకు సంబంధించిన అన్ని వివరాలను కమిటీ నిర్ణయించి వెల్లడించనున్నారు. ఈ కార్యక్ర మంలో గంధం వేణు, సనపల మోహన సురేష్, కాత్రు సుధాకర్, నిమ్మగడ్డ శేషు కుమార్, సత్య బాల తదితరులు ఉన్నారు.

సాయికీర్తి జీవితంలో చీకటి మయం..

అత్త కుటుంబీకులతో అన్యాయం..

పసిబిడ్డతో రోడ్డున పడ్డ వైనం..!

విశాలాంధ్ర -పలాస/వజ్రపుకొత్తూరు: ఉన్నత చదువులు చదువుకుంది.. బంగారు జీవితాన్ని ఆశించింది.. పెళ్లయిన రెండేళ్లకే ఆమె కన్నకలలు... భర్త కుటుంబీకులు చేసిన అన్యాయానికి పసిబిడ్డతో సహా రోడ్డునపడింది..ఇది ఒక విద్యావంతురాలైన బమ్మిడి సాయి కీర్తి దీనగాథ... విలేకరులకు ఆమె తెలిపిన వివరాల ప్రకారం..వజ్రపుకొత్తూరు మండలం, గుల్లలపాడుకు చెందిన బమ్మిడి సాయి కీర్తి ఎం.ఫార్మసీ చదువుకుంది. చిన్నప్పుడే తండ్రి బమ్మిడి కామేశ్వరరావు మృతి చెందగా తల్లి సుశీల సాయికీర్తిని పెంచి పెద్దచేసి, జలుమూరు మండలం, కోన సింహాద్రిపేటకు చెందిన మామిడి వెంకటేశ్వరరావు-జనార్దనమ్మ దంపతుల ఏకైక కుమారుడైన సాఫ్ట్వేర్ ఇంజనీర్ మామిడి కిరణ్ కుమార్ తో సాయికీర్తి వివాహం 10 ఫిబ్రవరి 2023న చేసింది. అత్త, ఆడపడుచు లలిత, ఆడపడుచు భర్త సంపతిరావు శ్రీకాంత్ ల డిమాండ్ మేరకు పెళ్లి సమయంలో కట్నకానుకల కింద 35 లక్షల రూపాయలతో పాటు 11 తులాలు బంగారు ఆభరణాలు అందజేశారు. మామిడి కిరణ్-సాయికీర్తిల అన్యోన్య దాంపత్యానికి సాక్షిగా 16 జూన్ 2024న కుమారుడు సాయి షాన్విక్ జన్మించాడు. ఈ నేపథ్యంలో హైదరాబాదులో తన బంధువు ఇంట్లో వుంటూ, కంప్యూటర్ కోర్సులు నేర్చుకుంటున్న భర్త మామిడి కిరణ్ 19 అక్టోబర్ 2024న ఆకస్మికంగా మృతిచెందినట్లు పిడుగులాంటి వార్త విన్నది సాయికీర్తి. ఐదునెలల పసికందుతో భర్త చనిపోయిన పుట్టెడు దుఃఖంలో సాయికీర్తి ఉండగా, అత్త,ఆడపడుచు ఏకమై సాయికీర్తి వద్దనున్న మొత్తం బంగారు ఆభరణాలు బలవంతంగా తీసుకొని, సాయికీర్తితో పాటు చిన్నారి సాయి షాన్విక్ ను కిరణ్ కుమార్ చనిపోయిన నెల రోజులలోనే ఇంటి నుండి గెంటేశారు. అనంతరం అత్త జనార్దనమ్మ ప్రోత్సాహంతో ఆడపడుచు లలిత మరియు ఆమె భర్త శ్రీకాంత్ కుటిల పన్నాగాలు పన్ని, ఒక తప్పుడు వీలునామా సృష్టించి, విశాఖపట్నం చంద్రంపాలెం లో మామిడి వెంకటేశ్వరరావు పేరున ఉన్న ఇంటిని మామిడి లలిత తన భర్త సంపతిరావు శ్రీకాంత్ పేరున రిజిస్టర్ చేసి, ఆస్తిని బదలాయించింది. ఈ సమాచారం తెలుసుకున్న సాయికీర్తి అత్తవారి కుటుంబం నుండి తనకు అన్యాయం జరిగిందని భావించి, న్యాయం కోసం మధురవాడ పోలీసులను ఆశ్రయించి 2 ఫిబ్రవరి 2025న ఫిర్యాదు చేసింది. వృత్తి రీత్యా అమెరికాలో స్థిరపడిన శ్రీకాంత్, లలిత దంపతులు శ్రీకాకుళంలో తమ దగ్గరి బంధువుల ఇంట్లో 7 ఫిబ్రవరి 2025న వివాహం జరుగుతుందని, ఆ వివాహం జరిగిన తర్వాత ఉమ్మడి కుటుంబ ఆస్తులపై చర్చించుకుందామని మాట ఇచ్చి , ముగ్గురు తప్పించుకుని తిరుగుతున్నా, పీఎం పాలెం పోలీసులు ఎటువంటి చర్యలు కూడా తీసుకోలేదు. ఇది గ్రహించిన సాయికీర్తి, వేరే గత్యంతరం లేక విశాఖపట్నం పోలీస్ కమిషనర్ ను ఆశ్రయించింది. దీనిపై స్పందించిన సిటీ కమిషనర్ వీరు దేశం విడిచి అమెరికా పారిపోకుండా 18 ఫిబ్రవరి 2025న అడ్డుకున్నారు. ఇది తెలుసుకున్న అత్తతో సహ శ్రీకాంత్ దంపతులు ఢిల్లీ వెళ్లి విమానం ఎక్కేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. దీంతో సాయికీర్తితో రాజీ పడుతున్నట్లే నటించి మళ్లీ అమెరికాకు వెళ్లిపోవడానికి ప్రయత్నిస్తుండగా, 28 ఫిబ్రవరి 2025న రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ హైదరాబాదులో ముగ్గురుని ఇమిగ్రేషన్ పోలీసులు అరెస్టుచేసి, విశాఖపట్నం పోలీస్ కమిషనర్ కు సమాచారం అందించారు. అక్కడ నుండి ముగ్గురు ముద్దాయిలను విశాఖపట్నం తరలించి, అరెస్టు చేసి భీమునిపట్నం కోర్టులో 2 మార్చి 2025న హాజరు పరిచారు. కోర్టు ముగ్గురిని రిమాండ్ విధించగా విశాఖ సెంట్రల్ జైలుకు తరలించారు. ఈనెల 11న ముగ్గురికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. ఇంత జరిగిన సాయికీర్తికి న్యాయం జరగలేదు. పీఎం పాలెం పోలీసుల ద్వారా తనకు అన్యాయం జరిగినప్పటికీ విశాఖపట్నం పోలీస్ కమిషనర్ తనకు న్యాయం చేసి మానవత్వం చాటుకున్నారని సాయికీర్తి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. తన కేసును పర్యవేక్షిస్తున్న పోలీస్ అధికారులపై తనకు నమ్మకం లేదని, తన కేసును సరి అయిన పర్యవేక్షణ కోసం వేరే ఏజెన్సీకి బదలాయించమని, సాయి కీర్తి విశాఖపట్నం పోలీస్ కమిషనర్ తో సహా పోలీసు ఉన్నతాధికారులకు వేడుకుంటున్నారు.

చక్రతీర్థ స్నానాలకు పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - హిరమండలం : డోలో యాత్ర మహోత్సవం లో భాగంగా హిర మండలం శుభలయ మెట్ట పై వెలసిన శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి చక్ర తీర్థ స్నానాలు వంశధార నదిలో ఘనంగా శుక్రవారం జరిగాయి. స్వామి వారి చక్రి తీర్థ స్నానాలు కు భక్తులు పాల్గొని వంశ దార నదిలో స్నానం ఆచరించి తీర్థ ప్రసాదంలు స్వీకరించారు. డోలా పున్నమి బుధవారం ప్రారంభం అయ్యింది. బుధవారం, గురువారం సంస్కృతి క కార్యక్రమాలు నిర్వహించారు. చక్రతీర్థ స్నానాలకు వచ్చిన భక్తులు అందరు అన్న ప్రశాదం స్వీకరించారు. ఈ అన్న దాన ప్రసాదంను శుభలయ గ్రామ కమిటీ సభ్యులు ఎప్పటి సంత్సరం వలె ఈ ఏడాది కూడా ఏర్పాటు చేశారు.

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనకు తొలిప్రాధాన్యత

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టెక్కలి నియోజక వర్గం కోటబొమ్మాళి పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కు ప్రజల నుంచి అధిక సంఖ్యలో వినతులు వచ్చాయి. ప్రజల నుంచి వచ్చిన వినతులు పరిశీలించి సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరితగతిన ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుంగా అధికారులు పని చేయాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, మెరుగుదలే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన రీతిలో మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉన్నామని అన్నారు. సాగు, తాగు నీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు వివరించారు. ప్రధానంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతులు వచ్చాయి. నూతన ఫించన్లు మంజూరు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు అందాయి.

ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అర్హత ఉన్న వారికి నూతన ఫించన్ మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. మాజీ శాసనసభ్యులు, కలమట వెంకటరమణ, మాజీ పిఎసిఎస్, కింజరాపు హరివర ప్రసాద్, బగాది శేషు, నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బి.వి.కె హై స్కూల్ ఆధ్వర్యంలో డాక్టర్ మాకేన సతీష్ సందేశాలు

విశాలాంధ్ర - జలుమూరు : సారవకోట మండలం అల్గాపులం బి వి కె పాఠశాల ఆధ్వర్యంలో పిల్లల భవిష్యత్ ప్రతిభావంతులైన పెంపకం అనే అంశంపై హైదరా బాదుకు చెందిన ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్ వ్యక్తిత్వ వికాస నిపుణులైన డాక్టర్ మాకేన సతీష్ వారి సందేశాలు ఉంటాయని పాఠశాల వ్యవస్థాపకులు బల పున్నయ్య మాస్టర్ తెలిపారు. సాయంత్రం జరిగే కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కచ్చితంగా పాల్గొని ఆయన సూచించారు. ఇటువంటి బృహత్తరమైన కార్యక్రమం మనం వినియోగించుకోవాలని పున్నయ్య మాస్టర్ కోరారు.

ఆత్మవిశ్వాసంతో అద్భుత ఫలితాలు సాధించవచ్చు

ఘనంగా బోరుభద్ర ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : పరీక్ష వ్రాయడానికి అట్ట, కలం మాత్రమే కాదు విద్యార్థులలో అద్భుత ఫలితాలు సాధించగలమనే ఆత్మవిశ్వాసం కూడా అవసరమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోరుభద్ర ప్రధానోపాధ్యాయులు వి.రామకృష్ణ అన్నారు. పాఠశాల వార్షికోత్సవం మరియు పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదవ తరగతి కీలకం అని, సాధించాలని కసి కి కృషి తోడైతే అత్యున్నత స్థాయికి ఎదగవచ్చునని అన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాయబోయే విద్యార్థులకు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ పరీక్ష సామాగ్రిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. పబ్లిక్ పరీక్షలు ఎదుర్కోవడం ఎలా అనే అంశం మీద ఉపాధ్యాయులు విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థులు ఒకరిని మించి ఒకరు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు, ఆలోచింపజేసే నాటికలు ప్రదర్శించారు. ఎనిమిదవ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన "భువన విజయం" అను చారిత్రిక నాటిక అందరినీ విశేషంగా ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకాన రాజు, ఉపాధ్యాయులు బి.లోకేశ్వర రావు, డి.ఉమా శంకర్, వెంకట రెడ్డి, కె.శ్రీధర్ రావు, డి.ఉమాదేవి, కె.రమణమ్మ, బి.విజయ లక్ష్మి, బి.నాగమణి, కె.శివాని రెడ్డి, బి.రజని, జి.జగదాంబ, బి.శ్రీనివాసరావు, పి.తిరుపతి రావు, శంకర రావు, గోపాలరెడ్డి, కమల కుమారి, సుశీల దేవి, సాయి శివాని, కృష్ణ, త్రివేణి,పి.అప్పన్న, స్థానిక వసతి గృహ సంక్షేమ అధికారి మాధవ రావు పాల్గొన్నారు.

ఇసుక అక్రమాలపై గుట్టుగా దర్యాప్తు...!

టెక్కలి మైన్స్ ఏడి విజయలక్ష్మి

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస పరిధిలోని నాగావళి, వంశధార నదులపై ముద్దాడపేట పురుషోత్తపురం ఒకటి రెండు ఇసుక ర్యాంపులను టెక్కలి మైన్స్ ఏడి విజయలక్ష్మి జిల్లా కలెక్టర్కు అందిన ఫిర్యాదులపై గురువారం శుక్రవారం గుట్టుగా దర్యాప్తు నిర్వహించారు. నదీ గర్భంలో లారీలను తొట్టెయ్యి జెసిబి లతో లోడింగ్ చేస్తున్నారని, అంతవరకు లారీలు వెళ్లేందుకు వీలుగా ర్యాంప్ ఏర్పాటు చేశారు. ఆ ర్యాంపు పైనే అధికారి వాహనం ఉంచి ఎటువంటి ర్యాంప్ నిర్మాణం జరగలేదని ఉన్నతాధికారుల వివరించడం విశేషం. అలాగే అనధికారికంగా పొందూరు మండలం సింగూరు, సరుబుజ్జిలి మండలం తెలికిపెంట ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఇసుక తవ్వకాలపై ఆమదాలవలస వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డాక్టర్ చింతాడ రవికుమార్ గ్రీవెన్స్ లో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు పై టెక్కలి మైన్స్ అధికారిని దర్యాప్తు చేయవలసిందిగా ఇచ్చిన ఆదేశాలతో గుట్టుగా పరిశీలన చేసి అక్కడ అక్రమాల్ని సక్రమాలే అంటూ సరిదిద్దుకున్నట్లు తెలుస్తోంది. ఫిర్యాదు దారు అక్రమ ర్యాంపులు వద్ద జరిగిన సన్నివేశాలను జిల్లా కలెక్టరు వివరించారు. దీంతో దర్యాప్తు అధికారిని నియమించారు. ముద్దాడపేట పురుషోత్తపురం ర్యాంపు ల వద్దకు గుట్టుగా వెళ్లి ఇసుక తవ్వకాలలో అక్రమాలు జరగలేదని నిర్ధారించినట్లు తెలిసింది. నిర్వాహకులు మాత్రం ఆమె ఎందుకు వచ్చారు మాకు తెలియదు అంటూ బదులిచ్చారు. ఏది ఏమైనాప్పటికీ వచ్చిన ఫిర్యాదులు లోని నిజా నిజాలను పరిశీలించ వలసిన అధికారులు ఇలా గుట్టుగా వచ్చి ఇక్కడ అక్రమాలు అన్నీ సక్రమాలే అంటూ నిర్ధారించ కోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

కాకినాడ ఆదిత్య లో ఘనంగా ఆక్షి టూకె ట్వంటీఫైవ్

- విద్యార్థులు కొత్త సాంకేతికత పై అవగాహన కలిగి ఉండాలి

- డా.యూ.డి.ప్రసన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : స్థానిక ఎచ్చెర్ల అడుగుల కూడలి వద్ద నున్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో కంప్యూటర్ ఇంటర్నల్ ఫెస్ట్ అక్షి టూకె - ట్వంటీఫైవ్(ఎసిఎస్2 కె 25) లో భాగంగా నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిథిగా ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ప్రొఫెసర్ అండ్ డీన్ డా.యూ.డి.ప్రసన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి ఫెస్ట్ లు విద్యార్థులు నిర్వహించడం విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత బయటకు వస్తాయన్నారు. ప్రస్తుతం ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, రోబోటిక్స్, డేటా సైన్స్ వంటి వాటి పైన విద్యార్థులు దృష్టి పెట్టి వాటిలోని మెలుకువలు తెలుసుకోవాలని, ఇలాంటి ప్రాముఖ్యత ఉన్న కోర్సులు శ్రీకాకుళంలో ఒక్క కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఉండడం నిజం యువత అదృష్టం అన్నారు.. ఇలాంటి కంప్యూటర్ రంగాన్ని ఎంచుకున్న విద్యార్థులు మంచి వార్షిక వేతనాలతో మంచి స్థాయిలో ఉన్నారని, మీరందరూ కూడా మంచి స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఫెస్ట్ లో భాగంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్యఅతిధి చేతుల మీదుగా బహుమతులను అందజేసి, కళాశాల తరపున విద్యార్థులు ఏర్పాటుచేసిన స్టాల్స్ లను,టెక్నికల్ ప్రొజెక్టులను ఆసక్తిగా తిలకించారు. అనంతరం డైరెక్టర్ బి.ఎస్. చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె. శివశంకర్ మాట్లాడుతూ ఈ రోజు సాంకేతిక పరిజ్ఞానం అత్యంత వేగంగా అభివృద్ధి చెందడానికి గల కారణం కంప్యూటర్ అన్నారు. విద్యార్థులు నిరంతరం కొత్త కొత్త విషయాలపై పరిశోధనలు చేయాలని, మన కళాశాల అందిస్తున్న కొత్త సాంకేతికతను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ముఖ్య అతిథిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె వేణు, కంప్యూటర్ విభాగాధిపతి ఎల్. ప్రసాద రావు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

శ్రీముఖలింగంలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - జలుమూరు : మార్చి 16 ఆదివారం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీముఖలింగం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించ బడుతుందని కార్యనిర్వాహకులు బొంగు దొరబాబు తెలిపారు. గిరిధర్ ఫిల్లింగ్ స్టేషన్ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత కంటి శిబిరం నిర్వహించడం జరుగుతుందని పలు ప్రాంతాల నుండి పాల్గొని కంటి పరీక్షలు జరుపుకోవాలని దొరబాబు కోరారు.

నేడు జలుమూరు మండల సమావేశం



విశాలాంధ్ర - జలుమూరు : శనివారం ఉదయం 10 గంటలకు మండల అధ్యక్షులు వాన గోపి అధ్యక్షతన జలుమూరు మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి కొమరాపు అప్పలనాయుడు తెలిపారు. ఈ సమావేశానికి ప్రతి అధికారి పూర్తి సమాచారంతో హాజరవ్వాలని అలాగే పాలకవర్గ సభ్యులు పాల్గొనాలని ఎంపీడీవో అప్పల నాయుడు కోరారు. స్థానిక శాసనసభ్యులు బొగ్గు రమణమూర్తి జిల్లేరని పాల్గొంటారని ఆయన తెలిపారు.

కౌన్సెలింగ్లో పారదర్శకంగా బదిలీ ప్రక్రియ చంద్రన్నకే సాధ్యం

విశాలాంధ్ర - పొందూరు : ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు చుట్టూ తిరిగే అవసరం లేకుండా బదిలీల్లో కౌన్సెలింగ్ ప్రక్రియ తీసుకుని వచ్చి పారదర్శకంగా బదిలీలకు అవకాశం కల్పించిన ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే సాధ్యమని పియూసీ ఛైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు పి. కూర్మారావు, వై. గోపాలరావు, వై రమాదేవి లు ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయునిగా పనిచేసిన సర్వేపల్లి ఉపాధ్యాయుడిగా ఈ దేశానికి అందించిన సేవలు ఉపాధ్యాయ సమాజానికి గర్వకారణమన్నారు. సర్వేపల్లి విగ్రహ నిర్మాణం చేసి అంజలి ఘటించారు. విగ్రహాన్ని పాఠశాలలో ఏర్పాటు చేసినందుకు అభినందించి వారిని దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుల సమస్య ను పరిష్కరించాలని ఎంఇఒ శ్రీరాములు కు సూచించారు. పాఠశాలలో నాడు-నేడు పనుల లో వున్న అవకతవకలపై విచారణ జరుగుతుందని అక్రమాలు వాస్తవమని తేలితే బాధ్యులపై చర్యలు అధికారులతో తీసుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దిగిలపల్లి రామ్మోహన్, సర్పంచ్ లక్ష్మి, నాయకులు అన్నెపు రాము, ఎంపీడీవో బి బదన శేఖరినాయుడు, అనకాపల్లి వాని, బి. శంకర్, అనకాపల్లి విజయలక్ష్మి, ఎంఈఓలు శ్రీరాములు, రాజారావు, మేజర్ పంచాయతీ ఈఓ మోహన్ బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

డోలో పౌర్ణమి ఉత్సవాల్లో పాల్గొన్న సీఈసీ మెంబర్ పద్మప్రియ

విశాలాంధ్ర - పోలాకి : మండలంలో ప్రియాగ్రహాలో వెలసియున్న లలిత త్రిపురాంతకేశ్వర స్వామి లక్ష్మీ వెన్నకేశవ ఆలయం వద్ద డోలో పౌర్ణమి మహోత్సవాలు ఈ నెల 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కమిటీ ఆహ్వానం మేరకు శుక్రవారం వైయస్సార్సీపి సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియమ్మకు ఆలయ అర్చకులు శ్రీ నాథ్ కిషోర్ శర్మ గోత్రనామాలు చదివి ప్రత్యేక పూజలను జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి ఛైర్మన్ కరిమి రాజేశ్వరరావు ఎంపీపీ ప్రతినిధి ముద్దాడ భైరాగినాయుడు మండల యూత్ అధ్యక్షులు రెంటికోట శ్రీనాథరావు ఎంపీటీసీ సుంకరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కంచి కామాక్షి, ఏకాంబరేశ్వరుల కళ్యాణం

విశాలాంధ్ర - పొందూరు : ఆధ్యాత్మిక పరిడవిల్లే పొందూరు మండల కేంద్రంలో కంచికామాక్షి ఆలయంలో శుక్రవారం కంచికామాక్షి, ఏకాంబరేశ్వరుల కళ్యాణమహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కంచికామాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ, విశ్వ బ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యం లో ఈ కళ్యాణం కనుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంది దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఉషోదయం నుండి వేద పండితుల మంత్రోక్తాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ కల్యాణ మహోత్సవానికి హాజరై అమ్మ తల్లిని దర్శించుకున్నారు. లోకమాత కంచి కామాక్షి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కంచికామాక్షి, ఏకాంబరేశ్వరుల కళ్యాణం సందర్భంగా పొందూరు, జి. సిగడాం మండలాల్లో వేలాది మంది భక్తులు పాల్గొని కల్యాణాన్ని తిలకించారు.

ఆదరణ - 3 పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - రణస్థలం : శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన్నున్న ఆదరణ త్రి పథకంపై గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈడీ ఆర్ గద్దెమ్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న వివిధ రకాల కులవృత్తి దారులకు ఆదరణ త్రి పథకం ఎంతో ఉపయోగపడుతుందని ఈ పథకాన్ని వివిధ కుల వృత్తిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ప్రభుత్వం ఆదరణ త్రి పథకం ద్వారా అధునాతన, టెక్నాలజీ తో కూడిన పరికరాలను అందించి ఆయా వృత్తిదారులకు ఆర్థిక అభివృద్ధి చెందడానికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఏ ఏ పరికరాలు ఎక్కువగా ఉపయోగపడతాయో ఆ పరికరాలను గుర్తించాలని ఆయా కుల సంఘ నాయకులను కోరారు. అలాగే రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురుజు రాము మాట్లాడుతూ గత ఐదేళ్లు వైసిపి పాలనలో వృత్తిదారులు సరైన ఆదరణ లేక జీవనోపాధికి దొరకక నానా అవస్థలు పడ్డారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటుందని ప్రభుత్వం సమగ్రం అభివృద్ధి రెండు కళ్లు విధానాలు దూసుకుపోతుందని తెలిపారు. వివిధ రకాల కులవృత్తిదారులంతా ఆదరణ త్రి పథకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే రాష్ట్రముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమం లో ఏ ఈ ఓ గోపి తోపాటు జిల్లాలో ఉన్న వివిధ కుల సంఘాల నాయకులు రజక, నాయి బ్రాహ్మణ, కమ్మర కుమ్మర, వడ్రంగి, మేదర, విశ్వబ్రాహ్మణ తదితర కుల సంఘాల నాయకులు ధర్మవరపు శంకరరావు సోపేటి రామారావు, దామర్ సింగ్, మహాలక్ష్మణ, కోన్నూ పాపారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చక్రధరుని డోలోత్సవ యాత్ర

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామంలో గత 14 రోజులుగా శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామివారి డోలోత్సవాలు ఆలయ ధర్మకర్తలు పొందర కృష్ణారావు, పీపీసీ రాంబాబు, పొందర విజయ కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్ర వారం స్వామివారి డోలోత్సవ యాత్రలో భాగంగా దర్శనానికి భక్తులు పోటెత్తారు. మట్టి కలశాలతో పానకం నైవేద్యంగా సమర్పించారు. జిల్లా నుండే కాక ఒరిస్సా రాష్ట్రము నుండి కూడా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. స్వామివారి ఆలయ ప్రాంగణంలో అరటి గెలలు కట్టి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. వివాహం కాని వారు, సంతానం లేనివారు, విద్యా ఉద్యోగం లేనివారు ఆలయ మండపం ప్రాంతంలో అరటి గెలలు మొక్కులు తీర్చుకుంటారు. గత 14 రోజులుగా ఆలయ ప్రాంగణంలో స్వామివారికి విశేష పూజలు, సేవ, గరుడవాహన సేవ, గ్రామంలో తిరువీధుల కార్యక్రమం చేపట్టారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా హరికథలు నాటికలు కచేరీలు గ్రామస్తులతో పాటు ఇతర గ్రామస్థులు ఆర్థిక సహాయంతో చేపట్టారు. ఈ యాత్ర జరిగే స్థలం ప్రధాన రహదారి కావడంతో ట్రాఫిక్ సమస్య అధిగమించేందుకు ఆలయ ధర్మకర్తలు తో పాటు పోలీస్ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన నీటిపారుదల శాఖ ఉద్యోగులు

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ స్థాయిలో 386 మందికి ఉద్యోగులకు ఉపశమనం

విశాలాంధ్ర - టెక్కలి : గత వైసిపి ప్రభుత్వంలో నీరు చెట్టు పనుల్లో అవకతవకలు జరిగాయని కక్షతో నీటిపారుదల శాఖలో వివిధ స్థాయిల ఉద్యోగులపై గత ప్రభుత్వం విజిలెన్స్ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని, నీరు చెట్టు పనులు తెదేపా నాయకులు చేపట్టి నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపణలతో తమపై కేసులు పెట్టారని, ఐదేళ్లుగా ఇబ్బందులు పడ్డామని, తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమపై పెట్టిన కేసులన్నీ ఎత్తివేసి ఉద్యోగులుగా ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర మంత్రి వర్గసమావేశంలో ప్రవేశపెట్టి కేసులు ఎత్తివేసే విధంగా మంత్రి కృషి చేశారని వివరించారు. ఈ మేరకు కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్లో నీటిపారుదల శాఖలో విధులు నిర్వహిస్తున్న వివిధ స్థాయి ఉద్యోగులంతా మంత్రి ని కలిసి మంత్రి కృషి కారణంగా కేసులన్నీ ఎత్తివేసారని ఈ సందర్భంగా వారు మంత్రికి అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. నీటిపారుదల శాఖ ఉద్యోగులు లోకేష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ స్థాయిలో 386 మందికి ఉపశమనం కలిగిందని మంత్రికి వివరించారు. జిల్లాలో 26 మంది ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దేవీ ఆశ్రమంలో పౌర్ణమి పూజలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలంలోని కుంచాలకుర్మయ్య పేటలోని దేవీ ఆశ్రమంలో శుక్రవారం పౌర్ణమి పూజలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. రాజరాజేశ్వరి దేవికి ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. పీఠాధిపతి తేజోమూర్తుల బాలభాస్కరశర్మ ఆధ్వర్యంలో ఈ పూజలు జరిగాయి. అలాగే శ్రీ చక్రానికి భక్తులచే కుంకుమ పూజలు నిర్వహించారు.

ఘనంగా హోలీ వేడుకలు

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలంలో అన్ని గ్రామాల్లో హోలీ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు ఉదయం నుండే వీధులలో తిరిగి ఒకరికొకరు రంగులు పూసుకొని హోలీ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. చిన్నారులతో పాటు యువకులు, పెద్దలు కూడా హోలీ వేడుకల్లో పాల్గొని ఆనందంగా గడిపారు.

మార్చి 31న మహాజన సభ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ప్రభుత్వ ఉద్యోగుల సహకార స్టోర్స్ మహాజన సభ మార్చి 31వ తేదీ సోమవారం ఉదయం 10.30గంటలకు బొందిలీపురం లోని సంఘ కార్యాలయం లో జరుగుతుందని జి. ఇ. సి స్టోర్స్ మేనేజర్ జి. లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలిపారు.

గుండె పోటుతో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మృతి

విశాలాంధ్ర - పొందూరు : పొందూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ ఉదయలక్ష్మి (53) శుక్రవారంగుండె పోటుతో మృతి చెందారు. స్వస్థలం ఏలూరుపట్టణంలోని స్వగృహంలో గుండెపోటుకు గురయ్యారు. ఆసుపత్రికి తరలించేటప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సీనియర్ అధ్యాపకురాలిగా జోన్-2లో పనిచేసిన ఉదయలక్ష్మి పదోన్నతి పై పొందూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ గా ఉద్యోగంలో చేరారు. కళాశాల అభివృద్ధికి తనవంతు కృషి చేశారు. ప్రిన్సిపాల్ మృతి పట్ల పియూసీ ఛైర్మన్ కూన రవికుమార్, ఎంఈఓలు శ్రీరాములు, రాజా రావు, మండల టీడీపీ అధ్యక్షులు రామ్మోహన్, సర్పంచ్ ఆర్. లక్ష్మి కళాశాల అధ్యాపకులు, సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

నిబంధనలకు విరుద్ధంగా కళింగ వైశ్య సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర - టెక్కలి : నిబంధనలకు విరుద్ధంగా అద్దాలలో కళింగ వైశ్య సంఘం ఎన్నికలు జరుగుతున్నాయని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పలువురు కళింగ వైశ్య సభ్యులు శుక్రవారం మీడియాకి తెలిపారు. అయితే గతంలో వైసిపి హయాంలో వారణాసి గోవిందరావు సంఘం నిబంధనలకు విరుద్ధంగా అద్దాలలో వైసిపి నేత దువ్వాడ శ్రీనివాస్ ఇంట్లో జామి నరసింహమూర్తి, జామి రమణయ్య, దోత మధ్యేశ్వరరావు లు బలపరిచి వారణాసి గోవింద రాజును వైశ్య సంఘ అధ్యక్షునిగా ప్రకటించుకొని ఆనాటి సంఘానికి టెక్కలి కి దుష్టు చూపించుకొని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సంఘం డబ్బుతో వారణాసి గోవిందరావు పరారైనట్లు అంటున్నారు. వారణాసి గోవిందరాజు ఊరి నుండి పరారైపోయిన నాటి నుండి నేటి వరకు లాడి శ్రీనివాసరావు సంఘం ఎన్నికలు పెట్టకుండా తానే సంఘం అధ్యక్షునిగా ప్రకటించుకుని సంఘానికి ఎన్నికలు పెట్టకుండా వరాలతో ఉన్న గోవిందరావు దగ్గర నుండి సంఘం డబ్బులు వసూలు చేయకుండానే సంఘాన్ని గాలికి వదిలేసి సంఘం భవనాన్ని తన సొంత అద్దాగా వాడుకుంటున్నారని కళింగ వైస్ సభ్యులు మండిపడుతున్నారు. ఎంతో ప్రతిష్ట కలిగిన టెక్కలి కళింగ వైశ్య సంఘం ఆస్తుల అలుం ఉండి, లేదా అనే విధంగా సంఘాన్ని భ్రష్టు పట్టించారని అంటున్నారు. సుమారు పది నెలలు ఓపిక పట్టి పలుమార్లు సంఘం ఎన్నికలు పెట్టాలని లాడి శ్రీనివాస్ ను అడిగినా ఇప్పటి వరకు అదిగో ప్రకటన లో మాట్లాడేసిన, కాబట్టి సంఘం సమస్య పరిష్కారం కొరకు కళింగ వైశ్య భవనానికి తాళం వేసి లాడి శ్రీనివాస్ సంఘ నిబంధనల ప్రకారం ఎన్నికలు జరుపమని సంఘ భవనం యొక్క లెక్కలు చెప్పమని సభ్యులు నిలదీసి ప్రశ్నించారంట. అయితే లాడి శ్రీను అప్పటికప్పుడు తనకు కావలసిన సుమారు 40 మందిని సంఘ భవనానికి పిలిపించి సంఘ నిబంధనలకు విరుద్ధంగా తన అనుయాయులతో అద్దాలలో ఆనాడు వారణాసి గోవిందరావు కు వైశ్య సంఘం అధ్యక్షునిగా బలపరిచిన ఆ వైసిపి నాయకులే నేడు కూడా అధ్యక్షునిగా లాడి శ్రీను ప్రకటించడం సరికాదని కళింగ వైశ్య సభ్యులు అంటున్నారు. ఈ ఎన్నికలను తీవ్రంగా ఖండిస్తున్నామని, సుమారు 2000 మంది సభ్యులు ఉన్న టెక్కలి కళింగ వైశ్య సంఘంలో జనరల్ బాడీ సమావేశానికి సభ్యులకు సమాచారం ఇవ్వకుండా,తీర్మానం లేకుండా అద్దాలలో కేవలం 30 మంది సభ్యులతో అక్రమంగా ప్రకటించుకున్న శ్రీనివాసరావు ఎన్నిక చెల్లదని, దీనిని తిరస్కరిస్తూ తీవ్రంగా ఖండిస్తున్నామని పలువురు టెక్కలి కళింగ వైశ్య సభ్యులు తెలిపారు.

మార్చి 20న తపాల అదాలత్

సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ వి.హరిబాబు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : శ్రీకాకుళం పోస్టల్ డివిజన్ పరిధిలోని తపాల వినియోగదారులు యొక్క వ్యక్తిగత ఫిర్యాదులు, సమస్యలు పరిష్కరించు నిమిత్తం మార్చి 20వ తేది గురువారం మధ్యాహ్నం 02 :00 గంటలకి సూపరింటెండెంట్ కార్యాలయం లో తపాల అదాలత్ నిర్వహించబడునని సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ వి. హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. తపాల సేవలకు సంబంధించిన ప్రత్యేక వ్యక్తిగత ఫిర్యాదులు ఈ అదాలత్ నందు చర్చించబడునన్నారు. శ్రీకాకుళం పోస్టల్ డివిజన్ పరిధిలోని తపాల వినియోగదారులు తమ సమస్యలు, ఫిర్యాదులు మార్చి 20వ తేదీ లోగా "తపాల అదాలత్" అనే శీర్షికతో "వి. హరిబాబు, సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసు, శ్రీకాకుళం పోస్టల్ డివిజన్-శ్రీకాకుళం 532001" అనే చిరునామాకు పంపించాలన్నారు. గడువు తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవన్నారు. ఫిర్యాదులు వ్యక్తిగతంగా కూడా తీసుకుని అదాలత్ కు హాజరు కావొచ్చునన్నారు.

పొన్నాడలో వైద్య శిబిరం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలంలోని పొన్నాడలో స్థానిక మహేష్ అగ్రిటెక్ లిమిటెడ్ వారి ఆర్థిక సహకారంతో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జెమ్స్ (రాగోలు) ఆసుపత్రికి చెందిన వైద్యులు సుమారు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను సరఫరా చేశారు. తీవ్ర చికిత్సలు అవసరమైనా వారికి ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ శిబిరం నిర్వాహకులు బ్రైట్స్, స్పందన స్వచ్ఛంద సంస్థలు సమకూర్చాయి. ఈ కార్యక్రమంలో నారాయణపురం ప్రాజెక్ట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు పంచిరెడ్డి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ పంచిరెడ్డి కృష్ణారావు, నేతాజీ సేవాపథం మహేష్ అగ్రిటెక్ లిమిటెడ్ హెచ్ఆర్ ప్రతినిధి రాజేశ్వరరావు పాల్గొన్నారు.

పిఠాపురం సభకు జన సేనానులు

విశాలాంధ్ర-సోంపేట: జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇచ్ఛాపురం నియోజక వర్గం నుంచి ఆ పార్టీ రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ లోళ్ల రాజేష్ ఆధ్వర్యంలో పిఠాపురం సభకు శుక్రవారం 50 మంది కార్యకర్తలు బస్సులో తరలి వెళ్లారు. పార్టీ హైకమాండ్ పిలుపుమేరకు ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి ఇచ్ఛాపురంలో చీకటి కృష్ణయ్య, కంచిలి మండలంలో పెద్దింటి రవీంద్రవర్ధన్, గుజ్జల శంకరరావు, కవిటి మండలం నుంచి బైపల్లి దాలయ్య, కదంబాల ప్రశాంత్, తదితర నాయకులతో పాటు కార్యకర్తలు తరలి వెళ్లారు.

టాటా క్యాపిటల్ స్కాలర్‌కు ఎంపికైన 'పద్మావతి' విద్యార్థినులు

ఉప్పాడ భవానీ

చింతు అనూష

రేగులపాటి బాలామణి

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలకు చెందిన విధ్యార్థినులు టాటా క్యాపిటల్ పంక్ స్కాలర్‌షిప్‌కు ఎంపికయినట్లు కళాశాల డైరక్టర్, సిహెచ్ దుర్గాప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న ఉప్పాడ భవానీ, రేగులపాటి బాలామణి, చింతు అనూష తదితరులు ఈ స్కాలర్ షిప్‌కు ఎంపికయినట్లు తెలిపారు. ఈ స్కాలర్ షిప్ ద్వారా ఒక్కో విధ్యార్థినికి ఏడాదికి రూ.12వేలు చొప్పున్నా, 3సంవత్సరాలు అందచేస్తారని అన్నారు. ఇంటర్ మార్కులు, ఇంటర్వ్యూ ఆధారంగా వీరిని ఎంపిక చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్, పల్లి సూరిబాబు, అకడమిక్ ఇంఛార్జ్, ఎం.శ్రీనివాసరావు, అధ్యాపకులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

సందడిగా హోలీ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: గ్రామాల్లో శుక్రవారం సందడిగా హోలీ జరిగింది. ముఖ్యంగా పిల్లలు ముఖానికి రంగులు పూసుకుని వీధుల్లో కలియ తిరిగారు.

తోలాపి గ్రామానికి మహర్దశ

1.54 కోట్లతో రోడ్లు, కాలువల నిర్మాణాలు

విశాలాంధ్ర-పొందూరు: దశాబ్దాలుగా అభివృద్ధి పనులకు నోచుకిని తోలాపి గ్రామానికి మహర్దశ పట్టింది. పియూసీ ఛైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ చొరవతో గ్రామంలో రోడ్లు, కాలువల నిర్మాణానికి, అభివృద్ధి పనులకు మొదటి విడతలో 24 రోడ్లు, కాలువలు నిర్మాణానికి రూ 1.54 కోట్లతో శుక్రవారం శంకుస్థాపనలు చేశా రు. రవికుమార్ ఆదేశాలు తో మాజీ పిఏసీఎస్ అధ్యక్షులు కూన సత్యరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మన్మ ధరావు సర్పంచ్ పి. అమ్మాయమ్మ, ఉపసర్పంచ్ శ్రీనివాసరావు మాజీ ఎంపీటీసీ లు పొన్నాడ అప్పారావు, పి. అప్పలనా యు డు. డి. సత్యం, గంగాధరరావు, తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్ష విద్యార్థులకు ప్లాంక్, స్కేల్,పెన్నులు పంపిణీ

విశాలాంధ్ర-పొందూరు: మండలం లోలుగు ఉపహార్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో పది పరీక్షలు వ్రాసి విద్యార్థినీ విద్యార్థులకు ఫ్లాంక్, స్కేల్స్,పెన్ను లను అందజేశారు. ఈ సందర్భంగా ఉపహార్ ఏరియా మేనేజర్ బి ఎం పాల్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షా హాలులో ప్రశాంత ఆలోచనలతో చక్కగా పరీక్షలు వ్రాయాలని కోరారు. పది పరీక్షలు మీ పదోన్నతకు సోఫానాలు కావాలని ఆయన కోరారు. తొందరపడకుండా నిదానమైన ఆలోచనలతో ఆన్సర్ వ్రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఏసుదాసు, కమ్యూనిటీ పెష్ లెటర్ లోపింటి అప్పారావు, మోహన్, ఉగాది,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జీవ వైవిద్యం తోనే.. మానవ జాతి మనుగడ

జిల్లా కన్స్యూమర్ క్లబ్స్ మాస్టర్ ట్రైనర్ ఎల్.వి చలం

విశాలాంధ్ర-పలాస: జీవ వైవిధ్యంతోనే మానవాళి మనుగడ ఏర్పడుతుందని, పర్యావరణ పరిరక్షణ ఉద్యమం ముందుకు తీసుకువెళ్లాలని, విద్యార్థి దశ నుంచే వినియోగ హక్కుల కోసం అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కన్జ్యూమర్ అసోసియేషన్ మాస్టర్ ట్రేని ఎల్.వి.చలం అన్నారు. శుక్రరవారం ఆయన విలేకరులతో భారత ప్రభుత్వం ఈ ఏడాది స్థిరమైన జీవనశైలికి సరైన పరివర్తన అనే ఇతివృత్తం తో వినియోగదారులను చైతన్య పరిచే కార్యక్రమాలతో పనిచేస్తుందని అన్నారు.మనం తినే విధానం, మనం ప్రయాణించే విధానం మనం కొనుగోలు చేసే మరియు ఉపయోగించే ఉత్పత్తులు మరియు సేవలలో ప్రాథమిక మార్పులు చేయవలసి ఉంటుందన్నారు. వినియోగదారుల కోసం స్థిరమైన మరియు ఆరోగ్యకరమైన ఎంపికలను మరింత స్థిరమైన జీవనశైలిని అందించడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు.మార్చి 15న జరిగే ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా, కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్, దాని సభ్యులు మరియు భాగస్వాములతో కలిసి, స్థిరమైన జీవనశైలికి న్యాయమైన పరివర్తన కోసం ప్రపంచవ్యాప్త పిలుపులో ఐక్యమవుదామని పిలుపునిచ్చారు. పర్యావరణ కాలుష్యం (గాలి, రసాయన మరియు ప్లాస్టిక్ కాలుష్యంతో సహా) ఇప్పటికే ప్రతి సంవత్సరం కనీసం 9 మిలియన్ల అకాల మరణాలకు కారణమవుతుందని అన్నారు. స్థిరమైన జీవనశైలిని అందించడానికి గ్రహ సరిహద్దులను దాటకుండా ప్రజల హక్కులు మరియు అవసరాలను తీర్చడానికి మనం ఇప్పుడే చర్య తీసుకోవడం చాలా అవసరం ఉన్నారు.స్థిరమైన జీవనశైలికి న్యాయమైన పరివర్తన కోసం కృషి చేయాలని,ఆహారం, నీరు, శక్తి, చలనశీలత, వినియోగ వస్తువులు, గృహనిర్మాణం, ఆర్థికం మరియు విశ్రాంతి వంటి ప్రధాన రంగాలలో స్థిరమైన జీవనశైలిపై దృష్టి పెట్టాలని అన్నారు.

చక్రధరుని దర్శించుకున్న ఎంఎల్ సి నర్తు.

విశాలాంధ్ర -కవిటి: మండలంలోని బెజ్జి పుట్టుగ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ చక్రధర పెరుమాళ్ల స్వామివారి డోలోత్సవాల సందర్భంగా ఎంఎల్ సి నర్తు రామారావు,మాజీ ఎంపీపీ నర్తు చామంతి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సత్యనారాయణ స్వామి, రాజేష్ స్వామిలు రామారావు దంపతులకు శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి,ఎస్పీ ప్రవీణ్ పాల్గొన్నారు.

చలో పిఠాపురం కి బయలుదేరిన జనసైనికులు

విశాలాంధ్ర-టెక్కలి: పిఠాపురంలో ఆవిర్భవ దినోత్సవ కార్యక్రమానికి టెక్కలి నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ కణితి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం చలో పిఠాపురం కి జన సైనికులు బయలుదేరారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ నియోజకవర్గం లో టెక్కలి, కోటబొమ్మాలి, సంతబొమ్మాలి, నందిగాం మండలాల నుండి జన సైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొని,చలో పిఠాపురం ఆవిర్భవ దినోత్సవ వేడుకలకు హలో టెక్కలి... చలో పిఠాపురం అంటూ నినాదాలు తీస్తూ బయలుదేరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జన సైనికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మండలంలోని జరజాం జంక్షన్ జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం జరిగిన ప్రమాదంలో తమిళనాడు రాష్ట్రం చెన్నైకు సమీపంలోని అవడి చిన్నమ్మన్ కోవెల వీధి చెందిన వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్ అండ్ టీ సంస్థలో పరిశ్రమలో పనిచేస్తున్న బి. ఆకాష్(35) శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం వైపు కారును డ్రైవ్ చేసుకుంటూ వెళ్తుండగా జరజాం జంక్షన్కు సమీపంలో ముందున్న లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో లారీ వెనుక భాగంలో కారు ఇరుక్కుపోయి కొంత దూరం లాక్కొనిపోయింది. దీంతో డ్రైవ్ చేస్తున్న ఆకాష్ అక్కడికక్కడే మృతిచెం దాడు. కారులో ఇరుక్కుపోయిన ఆకాష్ను పోలీసులు బయటకు తీసి శ్రీకాకుళం సర్వజనాసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ సమాచారాన్ని మృతుని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామివారిని దర్శించుకున్న డిఐజి

విశాలాంధ్ర-కవిటి: శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామివారి డోలోత్సవాల సందర్భంగా విశాఖపట్నం డిఐజి అట్టాడ బాబూజీ, శ్రీకాకుళం డిఎఫ్ఓ సంజయ్ చక్ర పెరుమాళ్ళ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాజు స్వామి, సత్యనారాయణ స్వామి పూర్ణకుంభంతో ఆహ్వానించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేపట్టి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పొందల రాంబాబు, పొందల విజయ్ కృష్ణ పాల్గొన్నారు.

ఉన్నతాధికారులు విచారణ తప్పంటున్న విద్యార్థినీల తల్లిదండ్రులు, గ్రామస్తులు

- పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు చాలా మంచి వ్యక్తిని అంటున్న గ్రామస్తులు
- విచారణ సరిగ్గా జరుపుకుండా తప్పుని నిర్ధారించడం సరికాదంటున్న విద్యార్థినీల తల్లిదండ్రులు

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలో పెద్దసాన గ్రామంలో గురువారం ఉపాధ్యాయుడు ప్రసాద్ విద్యార్థునీలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని విచారణ జరిపి ఎంఈఓ, డిప్యూటీ డిఈఓ, డీఈవో ఆయనను వెంటనే సస్పెండ్ చేసిన విషయం అందరికీ తెలిసినదే. అయితే పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం అందించకుండా విచారణ చేశామని చెప్పి ఉపాధ్యాయుడి పై తప్పుడు నిర్ధారణ చేసి సస్పెండ్ చేయడం సరికాదని శుక్రవారం విద్యార్థినీల తల్లిదండ్రులు గ్రామస్తులు అంటున్నారు. స్థానిక గ్రామంలో శుక్రవారం మీడియాతో తల్లిదండ్రులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రసాద్ మంచి వ్యక్తిని, పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులులో కొన్ని కలహాలు రావడం దీనికి ప్రధాన కారణం అయి ఉంటుందని విద్యార్థిని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఏమీ తెలియని చిన్నారులకు భయపెట్టి లిఖితపూర్వకంగా రాయించుకొని, సంతకాలు పెట్టుకుని అప్పటికప్పుడే ఉన్నత అధికారులకు ఇచ్చారని, కనీసం విద్యార్థుల తల్లిదండ్రులు కూడా చెప్పలేదని వాపోతున్నారు. ఏది ఏమైనా ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టి లోతుగా దర్యాప్తు జరిపించి చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు కోరుకుంటున్నారు.